క్లుప్తంగా

ఆర్‌యూబీ వద్ద లైట్లు వేస్తాం



జడ్చర్ల టౌన్: రైల్వేస్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన ఆర్‌యూబీ ప్రాంతంలో పాతబజార్ గాంధీ విగ్రహం నుంచి పోస్టాఫీస్ వరకు లైట్లు వేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో లైట్లు లేకపోవటంతో ఈవిషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా లైట్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆయన కమిషనర్‌ను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ ఆయా ప్రాంతాలను పరిశీలించారు. మున్సిపాలిటీ నిధుల ద్వారా లైట్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని వారు మున్సిపల్ విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. వారివెంట కౌన్సిలర్లు నందకిశోర్‌గౌడ్, రాజు, ప్రశాంత్‌రెడ్డి, వర్క్ఇన్‌స్పెక్టర్ సాదిక్, ఎలక్ట్రిషియన్లు వెంకటేశ్, కరీం ఉన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు తెలుగు వెంకటేశ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు భానుకుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర దివ్యాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. దివ్యాంగులకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా దేపల్లి రాజేష్



దేపల్లి రాజేష్

జడ్చర్ల టౌన్: ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా దేపల్లి రాజేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు దేపల్లి గోవింద్ నరేష్ మాదిగ శుక్రవారం నియామక పత్రం విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా రాజు, శివకుమార్, చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శిగా సుంకసారి శివప్రసాద్, కార్యదర్శి ప్రభుతుంగ, సాయికుమార్, కోశాధికారి తప్పెట విజయ్, అశోక్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, ప్రకాష్, వంశీకృష్ణ, రమేష్, రాఘవేంద్ర, సత్యం, మహేష్, సంజీవ, మమేష్, రవీందర్, రఘు, మల్లికార్జున్, అమరేశ్వర్‌లను నియమించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే 'లక్షడప్పులు వేయిగొంతుకలు' మహాసభ జయప్రదం చేసేందుకు నూతన కార్యవర్గం పాటుపడుతుందని నూతన అధ్యక్షుడు దేపల్లి రాజేష్ తెలిపారు.

ఓటుహక్కుపై అవగాహన

జడ్చర్ల టౌన్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్, సామాజికశాస్త్రం సంయుక్త ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. కళాశాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో 'పార్టీ ఫిరాయింపులు– ప్రజాస్వామ్యం'పై ఉపన్యాసపోటీలు 'ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యత' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, రాఘవేంద్రరెడ్డి, సదాశివయ్య, మాధురిలు పాల్గొన్నారు. బాదేపల్లి, పెద్ద ఆదిరాల జెడ్పీహైస్కూల్‌లోనూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఘనంగా కుంకుమాభిషేకం

జడ్చర్ల: పట్టణ శివారులోని శ్రీ చక్ర సహిత భవానీమాత శివ మార్కండేయ దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మిరియాల యాదయ్య పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: సంగారెడ్డిలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రాములు, నాయకులు కిల్లె గోపాల్, ఎస్.కురుమూర్తి శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు పార్టీ అఖిలభారత నాయకులు బృందాకారత్, బీవీ రాఘవులు, విజయరాఘవన్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు.

జడ్చర్ల: ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి జగన్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని చిన్నఆదిరాల, నాగసాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి ఇందుకు సంబంధించి రూ.20వేలు విరాళాలుగా సేకరించారు. నాయకులు జయరాములు, వెంకటయ్య, కృష్ణయ్య, చెన్నయ్య, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ విజయేందిర బోయి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే పలుమార్లు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేటలో జరిగిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు తప్పక అందుతాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు, డీసీసీ జనరల్ సెక్రటరీ సిరాజ్‌ఖాద్రి, డీసీసీ కార్యదర్శి కృష్ణయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్, ఏఎంసీ డైరెక్టర్ మక్సూద్, నాయకులు బుద్దారం సుధాకర్‌రెడ్డి, మల్లయ్య, లింగం, రాజేష్, శంకర్‌నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆఖరిరోజు అదే..

నవాబుపేట: గ్రామసభలు ఆఖరి రోజు ఆందోళన మధ్య కొనసాగాయి. శుక్రవారం పోలీసు పహారాతో సభలు ముగించారు. మండల కేంద్రంలో పాటు కారుకొండ, లోకిరేవు, కామారం గ్రామాల్లో పథకాల జాబితాలో తమ పేర్లు లేవంటూ చాలామంది అధికారులను నిలదీశారు. నవాబుపేటలో జరిగిన గ్రామసభలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్‌గా సాగింది. ఒక దశలో తోపులాట జరగగా పోలీసులు కలుగజేసుకొని వారందరికీ శాంతింపజేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ వారికి సర్దిచెప్పి సభను ముగించారు. కారుకొండలో సైతం ఇదే మాదిరిగా సాగింది. ఇప్పటివరకు 2781 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు.

వ్యవసాయ కూలీలందరికీ..

మహబూబ్‌నగర్ రూరల్: 'ఉపాధి' పనులతో సంబంధం లేకుండా భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ భరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని దివిటిపల్లిలో జరిగిన గ్రామసభలో ఎంపీడీఓ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ నిబంధనల..

రాజాపూర్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతిఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీఓ మశ్చందర్ అన్నారు.రాజాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చూడాలని ప్రజలు కోరారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ గంగాధర్‌గౌడ్ అధికారులను విజ్ఞప్తి చేశారు. రవిప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎగబడ్డ జనం

దేవరకద్ర: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభకు దరఖాస్తులు ఇచ్చేందుకు జనం ఎగబడ్డారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. తమ పేర్లు ఎందుకు రాలేదని పలువురు అధికారుల వద్దకు తోసుకువచ్చారు. గందరగోళ పరిస్థితి ఏర్పడడంతో అధికారులు సర్ది చెప్పారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈఓ సీత్యానాయక్, ఆర్ఐ శరత్ ఉన్నారు. మండలంలోని దేవరకద్ర, బల్సుపల్లి, జీనుగరాల, డోకూర్, నార్లోనికుంట్ల, కౌకుంట్ల మండలంలోని ఇస్రంపల్లి, పుట్టపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో 1169 దరఖాస్తులు వచ్చాయి.

ప్రశాంతంగా..

కోయిల్‌కొండ: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ కాళప్ప అన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి.

అధైర్య పడొద్దు..

మిడ్జిల్: సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని, ఎవరూ అధైర్య పడొద్దని మండల ప్రత్యేకాధికారి వెంకటేష్ అన్నారు. నాలుగు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 691, రేషన్‌కార్డుల కోసం 710, ఆత్మీయ భరోసాకు 112, రైతు భరోసా 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ గీతాంజలి పాల్గొన్నారు.

జాబితా చదివి..

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి, అమ్మపూరం, అప్పంపల్లి, ముచ్చింతల, చిన్నచింతకుంట గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ముందుగా ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా దరఖాస్తుదారుల జాబితా చదివి వినిపించారు.

పదేళ్లల్లో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



మూసాపేట మండలం జానంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. మూసాపేట మండలం జానంపేటలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించి ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకులు గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేస్తామని తెలిపారు. జాబితాల్లో పేర్లు లేని వారు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇదిలా ఉండగా గ్రామసభ వద్ద రైతు బీమా ద్వారా వచ్చిన రెండు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, నాయకులు శెట్టిశేఖర్, బగ్గి కృష్ణయ్య, సురేందర్‌రెడ్డి, బోయ కృష్ణయ్య, రాజేందర్‌రెడ్డి, బోడి వెంకటేష్, ప్రతాప్‌రెడ్డి, రాంకుమార్, రవి, చెన్నమ్మ ఉన్నారు.

అన్నివర్గాల వారికి ప్రభుత్వ పథకాలు

- పరిగి ఎమ్మెల్యే డా.టీ.రామ్మోహన్‌రెడ్డి

గండేడ్/మహమ్మదాబాద్: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా ఇస్తోందని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం గండేడ్ మండల కేంద్రంలో రూ.3కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్, మోడల్ ఇందిరమ్మ ఇళ్లు, మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ భవనానికి, పలు గ్రామాల సీసీరోడ్లకు పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల ద్వారా వచ్చిన జాబితాలో పేర్లు రాకుంటే మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. అర్హులందరికీ పథకాలు వర్తింపజేస్తామని ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల చేస్తారని మూడు విడుతలుగా బిల్లులు చెల్లిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నర్సింహులు, అడిషనల్ డీఆర్‌డీఓ ముసాయిదాబేగం, ఎంపీడీఓ దేవన్న, మహమ్మదాబాద్ తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీఓ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జితేందర్‌రెడ్డి, కేఎం నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గండేడ్ గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

అవకతవకలపై విచారణ జరపాలి

పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి



మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని ఓ స్పోకెన్ ఇంగ్లీష్ కేంద్రంలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ చౌరస్తాలోని టీఎన్‌జీఓ భవన్‌లో స్పోకెన్ ఇంగ్లీష్ సంస్థ ద్వారా నష్టపోయిన బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంస్థను మూసివేయాలని పండుగ సాయన్న సామాజిక సేవాసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణముదిరాజ్, టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, చైతన్య మహిళా సంఘం కార్యదర్శి శ్రీదేవి, బాధితులు మహేశ్వరి, చంద్రకళ డిమాండ్ చేశారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతున్న మోసాలకు డీఈఓ బాధ్యత వహించాలన్నారు. ఆ సంస్థ నిర్వాహకుడిని అరెస్టుచేసి చేతులు దులుపుకుకోవడమే కాకుండా కఠిన శిక్ష విధించి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోకపోతే డీఈఓ ఆఫీస్ ముందు నిరసన తెలుపుతున్నామని హెచ్చరించారు. సమావేశంలో పాలమూర్ లేబర్ సంఘం అధ్యక్షుడు గోపాల్‌కృష్ణ, మోహన్‌కృష్ణ, గోవింద్, వామన్‌కుమార్, ఆదిత్య, విజయ్, మన్యం, చైతన్య మహిళా సంఘం నాయకులు రామలక్ష్మి, శాంత, కస్తూరి పాల్గొన్నారు.

దీక్ష మండపం నిర్మాణానికి భూమిపూజ



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామిగుట్టపై పురాతన కాలంలో వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద దీక్ష మండప నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. వేములకి చెందిన దాత ఏడుదొడ్ల రాంరెడ్డి మండప నిర్మాణానికి రూ.2లక్షల విరాళం అందజేయడంతో ఆలయ నిర్వాహకులు పనులకు శ్రీకారం చుట్టారు. దాత రాంరెడ్డిని వారు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అస్కని నరేందర్, యుగంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజేష్ గౌడ్, నర్సింహ సాగర్, పల్లె జగన్, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. న్నారు.

క్రమబద్ధీకరించే వరకు పోరాడుతాం



రిలే దీక్షల్లో ఆర్టిజన్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): విద్యుత్ శాఖలో ఆర్టిజన్స్‌ను క్రమబద్ధీకరించే దాకా పోరాడుతామని విద్యుత్ శాఖ టీయూసీఐ యూనియన్ కార్యదర్శి వెంకటేశ్ అన్నారు. స్థానిక విద్యుత్ భవన్ ముందు నిర్వహిస్తున్న రిలే దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ఆర్టిజన్లు విద్యుత్ శాఖలో ఏడేళ్లుగా పని చేస్తున్నారని, వీరికి ప్రత్యేక రూల్స్‌ను అమలుచేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కమిటీ జేఏసీ జిల్లా కన్వీనర్ రాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలేష్, నాయకులు మహేష్‌యాదవ్, ప్రభాకర్, విజయ్‌కుమార్, హనుమంతు, జంగయ్య, పాషా, రాఘవేందర్, శ్రీశైలం, వెంకటేశ్, నాగేందర్ నాగభూషన్, శ్రీనివాసాచారి, మోహన్‌నాయక్, అశోక్, రఘు, విజయ్, వినోద్, రవి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేస్తున్న శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

రాజాపూర్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతను అందించేందుకు ముందుకొస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ఎంఈఓ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు ఐసడక్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎంఈఓ మంజుల, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎలయ్య, మోజెస్ పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్‌కు అధునాతన వాహనం



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక టౌన్ ప్లానింగ్ విభాగానికి తాజాగా అధునాతన వాహనం సమకూరింది. ఇందులో కొత్త సాంకేతిక పరికరాలు, డ్రెస్ కోడ్ ఉన్నాయి. ఈ వాహనంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన ఐదుగురు సిబ్బంది ఉండవచ్చు. ఇది జిల్లా కేంద్రంలో ఎక్కడైనా అనధికారిక భవన సముదాయాలు, అక్రమ కట్టడాలు, రోడ్డు ఆక్రమణలు ఉంటే పసిగడుతుంది. నిబంధనల ప్రకారం ఇలాంటి వాటిని తొలగించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని టీపీఓ లక్ష్మీపతి తెలిపారు.

ఎన్జీవో పేరుతో డబ్బులు వసూలు

మహిళపై కేసు నమోదు

మహబూబ్‌నగర్ క్రైం: పట్టణంలో ఓ మహిళ ఎన్జీవో ఏర్పాటు చేసుకుని.. స్థానిక ఓ ప్రజాప్రతినిధి పేరు వాడుతూ డబ్బులు వసూలు చేయడంతో పాటు ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను మోసం చేసిన ఘటనలో టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని పాల్‌సాబ్ గుట్టకు చెందిన రాములమ్మ మరో ఇద్దరూ ప్రశాంత్, వేణుగోపాల్‌తో కలిసి చైతన్య సేవా సమితి అనే ఎన్జీవో నడుపుతోంది. అయితే రాములమ్మ తను నడుపుతున్న ఎన్జీవోకు విదేశాల నుంచి పెట్టుబడులు వస్తాయని, మొదట లావాదేవీలు చూపడానికి కొంత డబ్బులు పెట్టుబడి పెట్టాలని తన సోదరి నిరంజనమ్మను నమ్మించి ఆమె దగ్గరి నుంచి రూ.5.65లక్షల నగదుతో పాటు మూడు తులాల బంగారం తీసుకున్నారు. ఆ తర్వాత నిరంజనమ్మను మరింత నమ్మించడం కోసం ఎన్జీవోలో సభ్యురాలిగా చేసింది. ఈ విషయంపై ఆ తర్వాత నిరంజనమ్మ విచారించుకోగా ఆమె ఇచ్చిన డబ్బులను ఎన్జీవో ఖాతాలో నమోదు చేయలేదని తెలుసుకొని డబ్బులు ఇవ్వాలని అడిగితే భయపెట్టడం జరిగిందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. రాములమ్మ మరో ఇద్దరి నుంచి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో పట్టణంలో ఓ ప్రజాప్రతినిధి పేరు వాడినట్లు తెలుస్తోంది.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా క్రీడా మైదానంలో రూ.13లక్షలతో నిర్మించిన కబడ్డీ క్రీడాకారిణులకు డ్రెస్సింగ్ రూం, క్రీడా సామగ్రి రూంలను, రూ.14 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ప్రారంభించి ఆర్చెరీ రేంజ్‌ను పరిశీలించారు. అలాగే స్థానిక 4, 5, 18, 21, 22, 27, 31, 46వ వార్డుల పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్లు తోకల యాదమ్మ, కె.వనజ, కిషోర్ కుమార్, వడ్ల రష్మిత, జి.సంధ్య, షబనాబేగం, తాటి గణేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్, డీఈఈ నర్సింహ, ఏఈ వైష్ణవి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రజినీకాంత్, కాంగ్రెస్ నాయకులు ఖాజాపాషా, రాషెద్, కృష్ణకుమార్ రెడ్డి, మోయిజ్, ప్రశాంత్‌కుమార్, ఇమ్రాన్‌ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

వరద కాల్వ పనుల తనిఖీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు వద్ద నిర్మిస్తున్న వరద కాల్వ పనులను శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ పనులు నాణ్యంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మోటార్‌లైన్‌లోని జేపీ ఐటీఐ కళాశాలను పరిశీలించారు. ఈ కళాశాల కొత్త భవనానికి రూ.కోటి మంజూరయ్యాయని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

విద్యార్థినులు అన్నిరంగాల్లో రాణింపు



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న విశ్రాంత హెచ్ఎం నర్సోజీ

రాజాపూర్(బాలానగర్): విద్యార్థినులు చదువులతో పాటు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని విశ్రాంత హెచ్ఎం నర్సోజీ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులకు బాలికల విద్య, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. సమాజంలో అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా తల్లిదండ్రులు గౌరవించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ 'బేటీ పడావో.. బేటీ బచావో' లక్ష్యాన్ని విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ భవన్‌లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దాతలు

పాలమూరు: ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 28 యూనిట్ల రక్తం దాతల నుంచి సేకరించి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుకు అందించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షుడు పుల్లాశ్రీనివాస్, ఉపాధ్యక్షు డు నాగభూషణం, బాలరాజు, శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్, బుచ్చిరెడ్డి, సుబ్రహ్మణ్యం, నర్సింహ పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రైవేటీకరణ ఆపాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ సంస్థను ప్రైవేటీకరించడం ఆపాలని ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు, రీజినల్ నాయకులు విజయబాబు, నాగరాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక బస్‌డిపో ఎదుట డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్రం విద్యుత్ బస్సు పథకాల్లో సవరణలు చేయాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీ, ఇన్సెంటివ్‌లు ఆర్టీసీకి ఇవ్వాలని, ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలని కోరారు. నాయకులు హకీం, శ్రీలత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు

కృష్ణా: మండలంలోని హిందుపూర్, ముడుమాల్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లోని మట్టిని అక్రమార్కులు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఆ గ్రామాల ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని మట్టిని ఇతర ప్రాంతాలకు రాత్రి, పగలు తరలిస్తున్న వాటిని అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



జానంపేటలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ వేణు

అడ్డాకుల: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వేణు అన్నారు. మూసాపేట మండలం జానంపేటలో శుక్రవారం సైబర్ మోసాలపై గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు సెల్‌ఫోన్లకు పంపే లింక్‌లను ఓపెన్‌చేసి సైబర్ మోసాలకు ఎవరు గురికావొద్దని సూచించారు. ఎవరైనా ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు డయల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను వాడేవారు అప్రమత్తంగా లేకుంటే సైబర్ నేరాలకు గురి అవుతారని హెచ్చరించారు.

సీటు బెల్ట్ తప్పక పెట్టుకోవాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ ఇజాజుద్దీన్

మహబూబ్‌నగర్ క్రైం: కారులో ప్రయాణం చేసే క్రమంలో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు సైతం సీటుబెల్ట్ తప్పక పెట్టుకోవాలని టూటౌన్ సీఐ ఇజాజుద్దీన్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే ముందు అది కండిషన్‌లో ఉందా.. లేదా అన్న విషయాన్ని చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు

దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారికి అర్చనలు చేశారు. దేవాలయంలో సామూహిక కుంకుమార్చన, సహస్ర లలితా పారాయణం నిర్వహించారు. అనంతరం అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమం కొనసాగింది.



వాసవీమాతకు పూజలు చేస్తున్న భక్తులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల ఎ. ఆంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602029

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797